నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
గురువారం | 23 నవంబర్ 2023 | పేజీలు 8





## మల్లన్న సేవలో మధ్యప్రదేశ్ మంత్రి రాజేంద్ర శుక్ల



మధ్యప్రదేశ్ మంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రజా ఆరోగ్యశాఖ మంత్రి రాజేంద్ర శుక్ల బుధవారం దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద మంత్రికి దేవస్థానం ఏఈఓ ఐఎన్వి మోహన్, అధికారులు,అర్చక స్వాములు ఆలయం మర్యాదలతో ఆహ్వానం పలికారు. శ్రీస్వామిఅమ్మవార్ల ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనలు వల్లించగా అధికారులు శేష వస్త్రం, లడ్డు ప్రసాదాలు, జ్ఞాపికతో మంత్రిని సత్కరించారు.

### బాబూ....

# అభ్యర్థులను ఖరారు చేయవ్వా..!





- టీడీపీ టికెట్ ఆశావహుల విన్నపం
- ప్రచారానికి సమయం ఉంటుందని ఆశాభావం

**కర్నూలు, సూర్యప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ తరపున ఆయా నియోజకవర్గాల్లో ఎవరికి టికెట్ ఇవ్వాలన్నది పార్టీ అధిష్టానం వీలైనంత త్వరగా నిర్ణయించి అధికారిక ప్రకటన చేస్తే అభ్యర్థులకు, పార్టీకి మేలు జరుగుతుందని ఆ పార్టీ తరపున టికెట్ ఆశిస్తున్న నాయకులు అధినాయకత్వాన్ని కోరుతున్నారు. పార్టీ ఎన్నికలకు సన్నద్ధం కావడానికి టికెట్ ఆశించి భంగపడిన వారికి బుజ్జగించడానికి పార్టీకి తగిన సమయం ఉంటుందని పేర్కొంటున్నారు. తెలుగుదేశం పార్టీకి అభ్యర్థుల ఎంపిక మొదటి నుంచి ఒక సవాల్‌గా ఉందని, పార్టీ సీనియర్ నాయకుడు ఒకరు వెల్లడించారు. పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితాను వీలైనంత త్వరగా ప్రకటించాలని పొలిట్ బ్యూరోలో ప్రతిసారి చర్చ జరుగుతుందని ఆయన అన్నారు. అయితే గెలుపోటములతో సంబంధం లేకుండా 70శాతానికిపైగా నియోజకవర్గాల్లో టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో అభ్యర్థుల ఖరారు ఆలస్యమవుతోందని ఆయన అన్నారు. దీనికి కారణంగా పార్టీ కొంత ఇబ్బందులు పడుతుందన్న మాట వాస్తవమేనని అంగీకరించారు. టికెట్ ఆశిస్తున్న వారు తమ అభ్యర్థిత్వాన్ని పార్టీ ఖరారు చేస్తే ఖర్చుకు వెనుకాడకుండా అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటారని ఆయన అన్నారు. అదే సమయంలో టికెట్ ఆశించి భంగపడిన నాయకులను పార్టీ అధిష్టానం బుజ్జగించడానికి కూడా తగిన సమయం ఉంటుందని ఆ సీనియర్ నేత తెలిపారు. ఎలాంటి ఇబ్బంది లేని 30శాతం నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటిస్తే మిగిలిన నియోజకవర్గాల నుంచి ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని పార్టీ ఆ నియోజకవర్గాల్లో కూడా అభ్యర్థుల జాబితాను అన్ని నియోజకవర్గాలతో కలిసి ప్రకటిస్తుందని వెల్లడించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 శాసనసభ, రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లో పార్టీ ఎవరికి టికెట్ ఇవ్వాలన్నది పార్టీ అధినాయకత్వానికి ఒక స్పష్టత ఉందని, ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జిలు స్పష్టం చేస్తున్నారు. ఒకటి, రెండు నియోజకవర్గాలు మినహా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఎవరికి టికెట్ వచ్చేది దాదాపుగా నిర్ధారణ ఉన్నప్పటికీ చివరి క్షణంలో మార్పులు, చేర్పులకు అవకాశాలు మిగతా 2లో

### పేరుకు 30 పడకల ఆసుపత్రి...

# మందులు కరువు

- బయట శ్రీమహాలక్ష్మి మెడికల్ షాపుకు రాసిస్తున్న డాక్టర్లు
- వెల్దుర్తి సిహెచ్‌సి డాక్టర్‌గా పనిచేస్తున్న ఒక వైద్యుడు బయట మెడికల్ షాపు నిర్వహిస్తున్నాడు
- నాలుగు రకాల ఔషధ మందులను డాక్టర్లు రాయిస్తే ప్రభుత్వాస్పత్రిలో దొరికేది మాత్రం ఒకటి
- మిగిలిన మందులు శ్రీమహాలక్ష్మి మెడికల్ షాపులో కొనుక్కోవాల్సిందే...
- 30 పడకల ఆస్పత్రి ఉండగా, మందులు బయట కొనుక్కోవడం ఏమిటని రోగుల ఆరోపణ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని నూతనంగా 30 పడకల ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. పేరుకే 30 పడకల ఆసుపత్రి ఇక్కడ మందులు దొరకకపోవడం ఈ ప్రభుత్వ వైద్యశాలలో మిగతా 2లో




వెల్దుర్తి సిహెచ్‌సి ఆసుపత్రి

### టీటీడీ ఆధ్వర్యంలో రూ.9కోట్లతో అత్యాధునిక వసతులతో

# ఏసీ కల్యాణ మండపం

- నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు
- స్థల దాత కుటుంబీకులకు సన్మానం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కల్యాణ మండపం శిథిలావ స్థకు చేరి సదుపాయాలు లేకపోవడంతో 40సంవత్సరాల క్రితం నిర్మించిన కల్యాణ మండపాన్ని తొలగించి దాని స్థానంలో మిగతా 2లో



నూతన టీటీడీ కల్యాణ మండప నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా, ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు

### పెరుగుతున్న ఎండుమిర్చి ధర

8లో

### మురుగునీటితో కలుషితమవుతున్న తుంగభద్ర నది నీరు

8లో

### వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్రను

# విజయవంతం చేయండి

**కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలో ఈ నెల 25వతేదీ నుంచి జనవరి 26వతేదీ వరకు నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అన్నారు. బుధవారం మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

సూర్య గురువారం | 23 నవంబర్ 2023

పేరుకు 30 పడకల ఆసుపత్రి...

# మందులు కరువు

**(మొదటిపేజీ తరువాయి)**

డాక్టర్‌గా పనిచేస్తున్న ఒక వ్యక్తి బయట శ్రీమహాలక్ష్మి మెడికల్ షాపుకు రాసి ఇవ్వడం జరుగుతుందని రోగులు వాపోతున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటేనే రోగులు వెనుకడుగు వేస్తున్నారు. వెల్దుర్తి సిహెచ్‌సి నందు ఓపి దగ్గర నుండి ఆసుపత్రిలో అనేక సమస్యలు తిష్టవేశాయని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. ఇలా అయితే మండలంలోని సామాన్య ప్రజలకు ప్రభుత్వం వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైద్య వృత్తిలో ఉండి ఇలా ప్రజలను జలగలా పీడించడానికి వైద్యుడి ధనదాహం ఏపాటితో అర్థమౌతుంది. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి, వారికి మందులు ఉచితంగానే పంపిణీ చేయాల్సిన వైద్యుడు ఇలా తన సొంత మెడికల్ షాపుకు రెఫర్ చేస్తూ మందులు ఆసుపత్రిలో లేవు, బయట ఉన్న మెడికల్ షాపులో తెచ్చుకోవాలని చెప్పడం మరీ దారుణమనే చెప్పాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకునే ఆ వైద్యుడిని విధుల నుండి తొలగించాలని ప్రజలు, రోగులు జిల్లా స్థాయి వైద్యాధికారులను వేడుకుంటున్నారు.

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను

# విజయవంతం చేయండి

**(మొదటిపేజీ తరువాయి)**

కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహణపై జిల్లాకు ప్రత్యేక పర్యవేక్షకులుగా నియమితులైన ఐఆర్ఎస్ అధికారి, కేంద్ర ప్రభుతువ కుటుంబ సంక్షేమ మంత్రిత్వక శాఖ డిప్యూటీ సెక్రటరీ కిరణ్‌కుమార్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వికసిత్ భారత్ సంక్పల్ యాత్ర 484గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్నామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందజేస్తున్న సహాయం, సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వికసిత్ భారత్ సంక్పల్ యాత్ర ప్రత్యేక పర్యవేక్షణ అధికారి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని దేశమంతటా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాసరరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత

# సీఎం జగన్‌దే

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు పేర్కొన్నారు. బుధవారం హోసూరు గ్రామంలో ఒకటవ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. జగనన్న పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్, సోమశేఖర్, సర్పంచు నాగప్ప, మాజీ సర్పంచు సోమశేఖర్, శ్రీనివాసులు, ఎంపిటీసీలు కేశప్ప, నెట్టేకల్లు మాజీ సర్పంచు బద్రీ, గ్రామ వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబూ.. అభ్యర్థులను ఖరారు చేయవూ..!

**(మొదటిపేజీ తరువాయి)**

ఉంటాయని వారంటున్నారు. అయితే పార్టీ మనసులో ఉన్న మాటను నాలుగైదు నెలలకు ముందే ప్రకటిస్తే ప్రచారానికి సమయం ఉండటంతోపాటు వ్యతిరేక వర్గాల్లో అసంతృప్తి ఉన్న నాయకులు, కార్యకర్తలను తమ వైపు తిప్పుకునేందుకు కూడా అవకాశం మెండుగా ఉంటుందని వారంటున్నారు. జిల్లాలో ఒకటి, రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో ఒక్కొక్కరు మాత్రమే టికెట్ ఆశిస్తున్నారని నియోజకవర్గ ఇన్‌చార్జిలు పేర్కొంటున్నారు. ఒకటి కంటే ఎక్కువగా టికెట్ ఆశిస్తున్న నియోజకవర్గాల్లో పార్టీ అధినాయకత్వం దృష్టి సారించి వారితో చర్చించి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తే బాగుంటుందని వారంటున్నారు. ఒకటి, రెండు నియోజకవర్గాల కోసం మిగిలిన అన్ని నియోజకవర్గాల అభ్యర్థుల ప్రకటన చేయకపోవడం వల్ల కొంత ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయని వెల్లడిస్తున్నారు. అభ్యర్థులను ఖరారు చేసి అధికారిక ప్రకటన చేస్తే తక్షణమే అవసరమైన ఇతర ఏర్పాట్లను పార్టీ అభ్యర్థులు పూర్తి చేసుకుంటారని వెల్లడిస్తున్నారు. పార్టీ అధినాయకత్వం తమ విన్నపాన్ని పరిశీలించి అభ్యర్థులను ఖరారు చేస్తారని వారు ఆశాభావంతో ఉన్నారు.

# ఘనంగా వనదేవతల విగ్రహాల ప్రతిష్ట

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేముల మండల కేంద్రంలోని కొర్రపోలూరు రహదారిలో కుందూనది ఒడ్డులో ఉన్న రాములమ్మ వనంలో దాతల సహకారంతో దాదాపు రూ.15 లక్షలతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ రాములమ్మ, లక్ష్మమ్మ, సీతలదేవి, రామేశ్వరస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్టోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విగ్వరణం, నవగ్రహ వాస్తు ప్రదాన దేవత కళశ స్థాపన, మధ్యాహ్నం 12:30కు హారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం మృత్స్యం గ్రహణం, అంకురార్పణ, దీక్ష హోమం, విగ్రహాలకు జలదివాసం, రాత్రి 7 గంటలకు దేవతామూర్తులకు నూటా ఎనిమిది కళశములతో మహా స్నపనం, షయ్యదివాసం, ధ్యానదివాసం, విగ్రహముల పైకధ్యానం సమర్పించుట కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి వేద స్వస్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అమ్మవారి విగ్రహాలకు పూజలు చేస్తున్న దృశ్యం

కన్నడ, ఉర్దూ బాషలను కొనసాగించకపోతే

# పాఠశాలను బంద్ చేయిస్తాం

★ పెద్దహరివాణంలో ఒక లెక్క.. హొళగుందలో ఒక లెక్కనా..?

★ పట్టించుకోని ప్రధానోపాధ్యాయుడుని బదిలీ చేయండి.. విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిబిఎస్ఈ పేరుతో కన్నడ,ఉర్దూ బాషలను రద్దు చేయడం వల్లా ఆ విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని ఆ బాషలను కొనసాగించకపోతే పాఠశాలను మూసి వేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు,కన్నడ యువక సంఘం నాయకులు బుధవారం చెప్పారు.గడిభాగంలో ఉన్న హొళగుంద ఉన్నత పాఠశాల మొదట్లో కన్నడ పాఠశాలగా పేరితో నామకరణం చేశారని ఇప్పుడు సిబిఎస్ఈ పేరుతో కన్నడ,ఉర్దూ బాషలను తోలగించడంతో ఎంత వరకు సబబు అని వారు ప్రశ్నించారు.ఆదోని మండలం పెద్దహరివాణం పాఠశాలలో కన్నడ బాషను కొనసాగుతుంటే హొళగుంద ఉన్నత పాఠశాలలో ఎందుకు కొనసాగడం లేదని ప్రశ్నించారు.ఆక్కడ ఒక లేక్క..ఇక్కడ ఒక లేక్కానని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎందుకు విద్యార్థుల గురించి ఆలోచించడంలేదని ప్రశ్నించారు.విద్యార్థుల,వారి తల్లిదండ్రుల,సంఘాల నాయకుల గోడును వినని ఈ ప్రధానోఫాధ్యాయుడు ఎందుకు వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.కన్నడ,ఉర్దూ బాషాల చదువులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆలాగే విద్యార్థులను ఆభద్ర భావాలకు గురి చేస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించకపోతే చివరికి జరిగేది పాఠశాల బంద్ అని వారు తేల్చి చెప్పారు.

టీటీడీ ఆధ్వర్యంలో రూ.9 కోట్లతో అత్యాధునిక వసతులతో

# ఏసీ కల్యాణ మండపం

**(మొదటిపేజీ తరువాయి)**

గత 40 సంవత్సరాల క్రితం టీటీడీ కల్యాణ మండపంలో అనేక శుభాకార్యాలు, వివాహాలకు వేదికగా ఉండేదన్నారు. అప్పట్లో పట్టణంలో ఎలాంటి కల్యాణ మండపాలు లేకపోవడంతో అందరికీ అందుబాటులో ఉంటూ శుభాకార్యాలు జరుపుకొనేవారు. అయితే కాలక్రమేణా మండపం శిథిలావస్థకు చేరుకోవడం, పట్టణంలో అనేక అధునాతనమైన మండపాలు ఉండడంతో మండపానికి తిరిగి పూర్వ వైభవం తీసుకుని రావడానికి గతంలో ఉన్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓల సహాయ సహకారంతో 2022 నవంబర్ 30వ తేదీన టీటీడీ వారు కల్యాణ మండప నిర్మాణానికి నిధులను మంజూరు చేశారన్నారు. ఈకల్యాణ మండపం 26,121 అడుగుల విస్తీర్ణంలో రెండస్తుల భవన సముదాయ నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 18నెలల్లో పూర్తిచేసి ప్రజలకు అంకితం చేసే విధంగా అధికారులు త్వరితగతింగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ మండపం పేదలకు కూడా అందుబాటులో తక్కువ బాడుగలు ఉండాలని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులను కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా వచ్చిన విరాళాలను రాష్ట్రంలో పురాతన ఆలయాల అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. అన్ని హంగులతో, అధునాతన సౌకర్యాలతో సువిశాల ప్రాంగణంలో రూపుదిద్దుకుని పట్టణంలోనే బెస్ట్ కల్యాణ మండపంగా నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. స్థలదాత కుటుంబీకులు మాట్లాడుతూ తాము 1978లో ఈస్థలాన్ని బొజ్జా వెంకటరెడ్డి సహకారంతో టీటీడీకి కల్యాణ మండపానికి అందజేశారని తెలిపారు. ఐదేళ్ళ క్రితం తాము కల్యాణ మండపం శిథిలావస్థకు చేరుకుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చామని దీనితో ఆయన స్పందించి నిర్మాణానికి భూమిపూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. తాము పట్టణంలో ఎంతో విలువ చేసే బాలికల జూనియర్ కళాశాలకు కూడా స్థలాన్ని దానం చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ నంద్యాలలో టీటీడీ ఆధ్వర్యంలో దైవకార్యం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కల్యాణ మండపానికి సహకరించిన స్థలదాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు.

ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, శశికళరెడ్డి, సిద్దం శివరాం, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, 13వ వార్డు ఇన్‌చార్జి నాగరాజు, నెరవాటి సత్యనారాయణ, దేశం సుధాకర్‌రెడ్డి, టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఏఈఈ లక్ష్మీపతి, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ మల్లికార్జున ప్రసాద్, డీఈ మనోహర్‌బాబు, కాంట్రాక్టర్ ఎన్‌జెఆర్, తదితరులు పాల్గొన్నారు.



నూతన తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండప నమూనా చిత్రం



శిలాఫలకానికి శంకుస్థాపన చేసిన దృశ్యం



సమావే శంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా

# అండగా భానుముక్కల సహకార సంఘం



చెక్కును అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** భానుముక్కల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ఛైర్మెన్ నీలి శ్రీనివాసులు చేతులమీదుగా ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు భార్య గొల్ల లక్ష్మీదేవికి 2లక్షల రూపాయల ఇన్సురెన్స్ క్లైయిమ్‌ను ఛైర్మెన్ నీలి శ్రీనివాసులు చెక్ రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ్మడపల్లె గ్రామానికి చెందిన రైతు శీలయ్య పిడుగుపాటుకు గురై మృతి చెందాడని సంఘం తరపున రైతు కుటుంబానికి ఇన్సురెన్స్ క్లైయిమ్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సి.ఈ.వొ అబ్దుల్ మునాఫ్, ఎ.ఈ.వొ షామీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లు షాక్ తగిలి వ్యక్తి మృతి



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని బుగ్గనిపల్లె గ్రామంలో అడవి పందుల వేట కోసం పెట్టిన విద్యుత్ వైర్లు తగిలి అదే గ్రామానికి చెందిన పిట్టల మాదన్న (49)అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకున్నది. వివరాలు మేరకు బుగ్గాన్‌పల్లి గ్రామానికి చెందిన మేకల కాపరిగా వెళ్లిన మాదన్న మంగళవారం విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన బోయ వెంకట రాముడు,బోయ జయ రాముడు,వడ్డే కప్పిట గాడు అలియాస్ మధు అడవి పందుల వేట కోసం విద్యుత్ వైర్లు ఏర్పాటు చేశారు. మేకల కాపరిగా వెళ్లిన పిట్టల మాదన్న విద్యుత్ వైర్లను గమనించక వైర్లను తగలడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు. అయితే పందుల వేట కోసం పెట్టిన వారు తమపైకి కేసు వస్తుందన్న భయంతో గ్రామ సమీపంలోని ముది గెటమ్మా పొలాల సమీపంలో గల రైల్వే ట్రాక్ ప్రక్కన పూడ్చి పెట్టారు. మృతి చెందిన భార్య,బంధువులు మంగళవారం రాత్రి,బుధవారం ఉదయం గాలించంగా రైల్వే ట్రాక్ ప్రక్కన పూడ్చిన గుంతను చూసి అనుమానం వచ్చి స్థానిక పోలీసులకు పిర్యాదు చేసారు. సి ఐ ప్రియతమ రెడ్డి, ఎస్ ఐ శివ శంకర నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని పూడ్చిన గుంతను పంచనామా నిర్వహించి మృతదేహాన్ని వెలికితీశారు. భార్య సరస్వతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు కలరు.గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ శివశంకర్ నాయక్ ముందస్తు చర్యలు తీసుకున్నారు.

# కులగణనను సమర్థవంతంగా నిర్వహించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివొ

**అవుకుమేజర్,న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపడుతున్న సమగ్ర కులగణన నవంబరు 27 నుండి జరగబోయే కార్యక్రమాన్ని వాలంటీర్ల ద్వార విజయవంతంగా జరిగేలా చూడేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఎంపిడివొ తెలియజేశారు. 27 నుండి ప్రారంభమయ్యే సమగ్ర కుల గణన కార్యక్రమములో భాగంగా బుధవారము సచివాలయ సిబ్బందికి మరియు వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమము నిర్వహించడమైనది. గ్రామ వాలంటీర్లు సచివాలయ సిబ్బందికి ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబ సభ్యుల వివరములు నమోదు చేయాలన్నారు. కులగణనలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్టంగా అమలు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎంపిడివొ, ఈ.వొ, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు హాజరయ్యారు.

# కర్నాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం..

**10బాక్సుల్లో 960ఎంఎల్ టెట్రా మద్యం ప్యాకెట్లు స్వాధీనం.**

**ఒకరు అరెస్టు..మరో వ్యక్తి పరార్..కేసు నమోదు**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నతుంభళం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున కోస్గి మండలం. దొడ్డిబెలగల్ గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి కర్నాటక రాష్ట్రం నుండి అక్రమంగా మద్యం ను పెద్దకడుబూరు మండలం పరిధిలోని చిన్న తుంభళం గ్రామంలో తెల్లవారుజామున అదే గ్రామానికి చెందిన తెలుగు రాముడు అనే వ్యక్తి ఇంటి వెనక భాగంలోని ఇంట్లోకి కర్నాటక మద్యం బాక్సులు చేరవేస్తున్న సమాచారం అందుకున్న జిల్లా ఎక్సైజ్ పోలీసుశాఖ స్క్వాడ్ ఎస్.ఐ స్వామి నాధన్. పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని మద్యం బాక్సలను చేరవేస్తున్న వ్యక్తులు పై దాడులు నిర్వహించారు.అదేగ్రామానికి చెందిన తెలుగు రాముడు వద్ద ఉన్న కర్ణాటక మద్యం విక్రయిస్తున్న బాక్సలతో పాటు మరో 10బాక్సలో ఉన్న 960 కర్నాటక 90ఎంఎల్ టెట్రా ప్యాకెట్లును స్వాధీనం చేసుకున్నారు.తెలుగురాముడుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కోసిగి ఎక్సైజ్ సీఐ సృజన బాబు బుధవారం విలేకరులకు తెలిపారు.మరోవ్యక్తి నాగరాజు పరారీలో ఉన్నాడని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

# నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలి

**స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు అఖిలపక్ష పార్టీల ధర్నా**




తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు నష్టపోయిన అన్నదాతలను అన్నివిధాలగా ఆదుకోవాలంటూ బుధవారం మండల అఖిలపక్ష పార్టీల నాయకులు టిడిపి రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు. సిపిఎం నాయకులు తిక్కన్న. పరమేశ్. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గుడిసే నర్సింహులు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందరాజు. మల్లేష్.ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు పలువురు రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పత్తి. వేరుశనగ పంటలకు ఒక ఎకరానికి రూ 40.వేలు చోప్పున రైతులకు నష్ట పరి హారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మిరప పంటకు కూడా ఒక ఎకరానికి రూ 50. 000వేలు చోప్పున పరిహారం చెల్లించాలని. మొక్కజొన్న. సజ్జ ఎకరానికి రూ 30.000వేలుచోప్పున ఇవ్వాలనివారు కోరారు. అదే విధంగా హులికన్వీ ప్రాజెక్టు నుండి కాలువల ద్వారా మిరప పంటలకు సాగునీరు డిసెంబర్ నెల వరకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పులికనుమా ప్రాజెక్టు ద్వారా బసలదొడ్డి. పులికనుమ. చిన్నతుంభళం. బాపులదొడ్డి. పీకలబెట్టా గ్రా మాలప్రజలకు తాగునీరు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల తాహశీల్దారు వీరేంద్ర గౌడుకు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్. టిడిపి. సిపిఎం. నాయకులు కార్యకర్తలు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన వీఆర్ఓకు ఆర్థిక సహాయం

**– మెరుగైన వైద్య చికిత్సలు అందించండి**



వీఆర్వో ఆరోగ్య పరిస్థితిని వైద్యాధికారులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సామూన్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ః** ఆళ్లగడ్డ మండలంలోని పేరాయిపల్లె మెట్ట సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వీఆర్‌ఓ ఆదిలక్ష్మికి మెరుగైన వైద్యం కోసం రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ మరియు జిల్లా కలెక్టర్ రూ.5లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బుధవారం స్థానిక ఉదయానంద్ ఆసుపత్రిలో గాయపడిన వీఆర్‌ఓను పరామర్శించి కుటుంబ సభ్యులకు రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ తరుపున రూ.3లక్షలు, జిల్లా కలెక్టర్ తరుపున రూ.2 లక్షలు వెరసి మొత్తం రూ.5లక్షలు ఆర్థిక సహాయ చెక్కును జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్‌ఓ పుల్లయ్య ఇతర రెవెన్యూ సిబ్బంది అందజేశారు. గాయపడిన వీఆర్‌ఓకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఆళ్లగడ్డ 8వ సచివాలయంలో వీఆర్‌ఓగా పనిచేస్తున్న ఆదిలక్ష్మి త్వరగా కోలుకోవాలని రెవెన్యూ సిబ్బంది ఆకాంక్షించారు. నంద్యాల ఆర్డీవో శ్రీనివాసులు, కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉదయానంద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీఆర్‌ఓను పరామర్శించారు.

# మాధవస్వామిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి..ఏపీటీఎఫ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షుడు , జిల్లా ఫ్యాప్టో చైర్మన్ మరియు బనగానపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బి. మాధవస్వామి పై ఉన్న అక్రమ సస్పెన్షన్‌ను తొలగించి తక్షణమే విధులలోకి తీసుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సాంబశివుడుజిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ ను కలిసివినతిపత్రం అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బనగానపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పదో తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను, క్లాస్ టీచర్ మరియు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడైన బి.మాధవ స్వామిని అసభ్య పదజాలంతో దూషించారని వారు విమర్శించారు.అయితే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయురాలు పైచర్యలు తీసుకోకుండా సంఘటనతో ఎలాంటి సంబంధం లేని అంకితభావంతో పనిచేస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న మాధవస్వామిని సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్యగా వారు పేర్కొన్నారు. మాధవస్వామిని సస్పెండ్ చేసిన తర్వాత రోజు నుండి ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల ప్రార్థన సమయంలో మరియు ముగింపు సమయంలో మాధవస్వామిగురించి చెడుగా చెప్పడం, విద్యార్థులను,విద్యార్థులు తల్లిదండ్రులను , చివరకు ఉపాధ్యాయులను కూడా ప్రభావితం చేస్తూ మాధవస్వామికి వ్యతిరేకంగా లేఖలు రాయించుకోవడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారని వారు అన్నారు. కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి



ప్రధానోపాధ్యాయురాలు పై నిష్పక్షపాతమైన అధికారులతో సంఘటనకు సంబంధం ఉన్న విద్యార్థులతో సమగ్రమైన విచారణ చేపట్టి తప్పు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు మల్లెల పుల్లయ్య, ఆవుల మునిస్వామి, ఆర్. జయరాం, నగిరివెంకటేశ్వర్లు, ఎం. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపురంలో ఏపి వై నీడ్స్ జగన్ కార్యక్రమం

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సిపి నేత విశ్వనాథ్‌రెడ్డి ఏపి వై నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పథకాలకు సంబంధించి వెల్ఫేర్ స్కీం డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సిపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నన్నూరులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



ప్రజలతో మాట్లాడుతున్న గౌరు చరితారెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో బుధవారం బాబూ–ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరయ్యారు. ఆమె ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోవిందరెడ్డి, మోహన్‌రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, విజయుడు, మైనార్టీ నాయకులు ఖాజామియ, సర్దార్‌బేగ్, షేరు, జాకీర్‌హుస్సేన్, షఫి, వెంకటనాయుడు, శేఖర్, చంద్రశేఖర్, రెడ్డి, మోహన్, వడ్లబాష, జనసేనా సైనికులు సాయి, వేణు, మండల నాయకులు లక్ష్మికాంతరెడ్డి పాల్గొన్నారు.

సూర్య



# సర్పంచుల నిధులు కాజేసిన ఘనత వైసీపీదే



మాట్లాడుతున్న మాజీ మంత్రి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఏప్రభుత్వం లేనివిధంగా గ్రామ పంచాయతీలో సర్పంచుల నిధులను సైతం కాజేసిన ఘనత ఒక వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. మండలంలోని మల్లె వేముల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న మాజీ మంత్రికి టిడిపి నాయకులు,కార్యకర్తలుపెద్దఎత్తున గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఒక్క అవకాశం అని చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, నిరుద్యోగులను గాలికి వదిలేసారన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో సాగు, తాగు నీటి వనరులను విస్మరించారు. గ్రామాల్లో అభివృద్ధి జాడే కనిపించడం లేదని ఆరోపించారు.అభివృద్దిని గాలికి వదిలేసి టిడిపి నాయకుల,కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా వైసీపీ ప్ని చేస్తుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే 18 సంవత్సరాలు నిండిన మహిళకు నెలకు రూ1500 లు,రాష్ట్రంలోని మహిళలందరికీ ఆయా జిల్లాల వారీగా ఉచిత బస్సు ప్రయాణం,ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. రాష్ట్ర ప్రజలు టిడిపికి ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు సహకరించాలని ఆమె కోరారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ భాష,మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి,టిడిపి నాయకులు కొలిమి హుసేన్‌వలి,ఈదుల ప్రతాప రెడ్డి,మాజీ సర్పంచ్ శాస్త్రి,ప్రమోద్,నరసింహా,సురేష్, రాజా,శివరాం రెడ్డి,రజాక్,బషీర్,జెట్టి నాగరాజు,గఫార్,అజీం,ఇర్షాద్,రియాజ్,శేఖర్ రెడ్డి,టైలర్ ఖాధర్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం పుట్టిందే.. వైఎస్సార్‌సిపి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందే వైఎస్సార్‌సిపి అని, నవరత్నాల సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగన్‌దేనని, రాష్ట్ర భవిషత్ బాగుండాలంటే తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌కు జగన్ కావాలని మున్సిపల్‌చైర్మన్ మారూఫ్ ఆసియా, కోఆప్షన్ మెంబర్ ఎంఎ రషీద్, కౌన్సిలర్ రంగస్వామి, వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్, వైసిపి నాయకులు మొల్లా మహ్మద్ రఫీక్‌లు అన్నారు.బుధవారం 20 వార్డు సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శిల్పా ఆదేశాల మేరకు నిర్వహించి, పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజి క లలు కన్న గ్రామా స్వారాజ్యాన్ని తెచ్చి ప్రజల వద్దకే పారదర్శక పాలన అందించిన ఘనత వైసిపిదేనని అన్నారు. నియోజకవర్గంలో శిల్పా ప్రభుత్వ పథకాలతో పాటు సొంత నిధులతో పేద బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు, రైతులకు అండగా నిలిచారని అన్నారు. ఆత్మకూరు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే సంకల్పంతో ప్రభుత్వ వైద్యశాలతో అన్ని వసతులతో కూడిన వైద్యాన్ని అందుబాటులో శిల్పా తెచ్చారని, నియోజకవర్గంలో ఎక్కడ ఆపద వచ్చినా అక్కడ ప్రత్యక్షమై అండగ నిలిచి చేయూతనందించే మహా నాయకుడు శిల్పా అని అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేను రానున్న ఎన్నిలెకల మళ్లి గె లిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళ నాయకురాళ్లు మెహిరున్ బి, బషిరూన్‌బి, షైమున్, దరగమ్మ, సుబ్బమ్మ, వైసిపి నాయకులు గఫార్, రమణ, షహిన్‌షా, మద్దిలేటి, మజీద్, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్ మారూఫ్ ఆసియాకు స్వాగతం పలుకుతున్న మహిళనాయకురాళ్లు

# మళ్లీ జగన్‌ను సిఎం చేసి రుణం తీర్చుకోవాలి



మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** మిద్దూరు మండల పరిధిలోని పీరుసాహెబ్‌పేట గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమంను వైసీపీ మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, పీరుసాహెబ్‌పేట సర్పంచు చంద్రశేఖ ర్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, సహకార సొసైటి చైర్మెన్ నాగతులసిరెడ్డి, జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నారని మళ్లీ జగన్‌ను సిఎం చేసి రుణం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత సిఎం జగన్‌దే అని అన్నారు. అంతే కాకుండా దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి ఇంటింటికి తిరుగుతూ మళ్లీ జగన్‌ను సిఎం ఎందుకు చేయాలో వివరించారు. సంక్షేమ ఫలాలు అర్హులందరికి అందాలంటే జగన్‌ను సిఎం చేయాలని అన్నారు. నవరత్నాల ద్వారా పేద ప్రజలకు వారి ఇంటి వద్దకే పథకాలు అందించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ తువ్వా శివ రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కైప శ్రీధర్‌రెడ్డి, మార్కెట్ యార్డు మెంబర్ జగదీశ్వర్‌రెడ్డి, జబ్బార్, సర్పంచు నాగస్వామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, తువ్వా రామనాగేశ్వర్‌రెడ్డి, చింతలపల్లి మల్లేశ్వర్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# వంద రోజులు పని దినాలు కల్పించాలి

సామాజిక తనిఖీల్లో పిడి .రామచంద్రారెడ్డి



**పాములపాడు,మేజర్ న్యూస్ :** జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని దినాలు కల్పించాలని డ్రామా పీడీ రామచంద్రరెడ్డి అన్నారు. బుధవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ 2021- 22 ఫైనల్స్ సంవత్స రానికి సంబంధించి మండలంలో 2022 ఏప్రిల్ ఒకటి నుండి 2023 మార్చి 31 వరకు పంచాయతీరాజ్ ,హౌసింగ్, పశుసం వర్ధక శాఖ, ఈజీఎస్, శాఖలకు సంబంధిం చిన 615 పనులకు గాను 8,40, 23,575 రూపాయలు ఖర్చు చేసినట్టు చెప్పారు ఉద్యో గులందరూ పనిపై శ్రద్ధతో పనిచేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రతి పనిని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని రాష్ట్రవ్యా ప్తంగా దాదాపు 12 లక్షల మంది ఉద్యోగులు ఈజీఎస్‌లో పనిచేస్తున్నారు ఈ స్కీము నిలిపివేస్తే 12 లక్షల కుటుంబాలు ఉపాధి కోల్పోతారని విషయాన్ని గ్రహించి పనిచేయాలన్నారు. పని ప్రదేశంలో తప్పనిసరిగా బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని చెప్పారు. ఈ తనిఖీల్లో రికవరీ రూ33. 251, పెనాల్టీ రూ.14.861 రెటిఫికేషన్ రూ5641 రీ ప్లాంటేషన్ రూ1, 66.812 డ్రాప్ రూ. 3,19.534గా తెలిసినట్లు వివరి ంచారు. ఈ సమావేశంలో ఏపీ డి అన్వరా బేగం, ఏపీవో బాలాజీ నాయక్ జె క్యూ సి ఓ గంగాధర్ ఎస్ ఆర్ పి కన్నారెడ్డి ఏపిఓ విమలమ్మ పాల్గొన్నారు.

# నందికొట్కూరుకు చేరుకున్న అక్షింతలు



అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మాలాధారులు

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరం నుంచి వేదపండితులు ఆశీర్వదించిన రాముల వారి అక్షింతలు బుధవారం నందికొట్కూరుకు చేరుకున్నాయి. ఈ అక్షింతలను రామ నామం జపిస్తూ ఆత్మకూరు రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి రాముల వారి దేవాలయం వరకు ఆంజనేయ మాలాధారణ స్వాముల సమక్ష్యంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నంద్యాల జిల్లా సెక్రటరీ గూడూరు రవికుమార్‌రెడ్డి, బీజేపీ నాయకులు కాకర్ల కిరణ్‌కుమార్, పాణ్యం నరేంద్ర, నవీన్‌కుమార్, బీజేవైఎం నాయకులు గూడూరు శివప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే ప్రభుత్వం పై టిడిపి విమర్శలు



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఉనికి కోసమే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పై తెలుగుదేశం నాయకులు అభివృద్ధి లేదని విమర్శలు చేస్తున్నారని చాగలమర్రి మండలాధ్యక్షుడు రామిశెట్టి వీరభద్రుడు, వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి సీనియర్ నాయకులు గొడిగనూరు ఎంపీటీసీ పత్తి నారాయణలు విమర్శించారు. బుధవారం చాగలమర్రి మండలం గొడిగినూరు గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ సంజీవ రాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో వారు ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి జగనన్న నవరత్నాల ద్వారా దాదాపు ప్రతి కుటుంబానికి మేలు చేశారన్నారు. ఇది అభివృద్ధి కాదా అనివారు తెలుగుదేశం నాయకులను ప్రశ్నించారు. కళ్ళు ఉండి అభివృద్ధి జరగడం లేదని విమర్శించడం తగదన్నారు. ఒక్క గొడిగనూరు గ్రామంలోనే వివిధ సంక్షేమ పథకాలద్వారా ప్రభుత్వం 12 కోట్ల 41 లక్ష రూపాయల పైగా నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో వేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని తిరిగి జగనన్నను ఆశీర్వదించాలన్నారు. అలాగే ఆళ్లగడ్డ శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే గంగుల నానిని తిరిగి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు ఎంపీటీసీ. పత్తి నారాయణ, ఎంపీడీవో మహబూబ్ దౌలా, కార్యదర్శి దస్తగిరి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు సంజీవ రాయుడు , సూర్యనారాయణ, తులసయ్య, రమేష్, డాబా మనోహర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర-పవిత్ర అక్షింతలు అందజేత



అక్షింతలతో విశ్వ హిందూ పరిషత్ సభ్యులు

**కౌతాళం,మేజర్ న్యూస్:** రామ జన్మభూమి అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం త్వరలో పూర్తి అయ్యి మహాప్రాణ ప్రతిష్ట జరుగుతున్న ఈ శుభ సందర్భంలో 'భగవాన్ రామ్ లల్లా విరాజ్‌మాన్'ను పూజించిన పవిత్ర అక్షింతలు జిల్లా కేంద్రం నుంచి రెవెన్యూ మండలాలకు అందించారు. అలాగే కౌతాళం మండలానికి కూడా ఆ పవిత్రమైన అక్షింతలను జిల్లా నాయకులు అర్ధగేరి బసవన్నగౌడ్, హనుమంతరెడ్డి, ఇతర జిల్లా నాయకుల చేతుల మీదుగా కౌతాళం మండల విశ్వహిందూ పరిషత్ నాయకులు చంద్రశేఖర్ జాగిర్దార్‌కి అందజేశారు. ఈ పవిత్రమైన అక్షింతలను దగ్గరలోని దేవాలయాల్లో ఉంచి పూజాది కార్యక్రమాలను నిర్వహించి అయోధ్య రామ మందిర ట్రస్టు వారు నిర్ణయించిన పద్ధతిలో మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు అక్షింతలతో పాటు అయోధ్య మందిరం యొక్క భవ్యమైన చిత్రపటం, సూచన పత్రాన్ని అందజేస్తామని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

# తిరుమలలో శ్రీమఠం పీఠాధిపతులకు టీటీడీ ఘనస్వాగతం



**మంత్రాలయంమేజరున్యూస్ :** మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీసుభుదేంద్ర తీర్థులు బుధవారం తిరుమల తిరుపతి దేవస్తానం చేరుకొన్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్తానం ఈఓ ధర్మారెడ్డి టీటీడీ సాంప్రదాయాలకు అనుగుణంగా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టీటీడీ అర్చకులు పీఠాధిపతులను ఛటారితో సత్కరించి స్వాగతం పలికారు. పీఠాధిపతులు కలియుగవైకుంఠవాసి, భక్తజనబాంధవుడైన శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళ మూర్తిని దర్శించుకొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొన్నారు. అనంతరం పీఠాధిపతులు తిరుమలలో శ్రీరాఘవేంద్రస్వామి మఠానికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు టీటీడీ ఈఓ ధర్మారెడ్డి, ఇతర టీటీడీ అధికారులకు ఆశీస్సులు అంద జేశారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని



**చాగలమర్రి,మేజర్‌న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నవ్యశ్రీ అనే విద్యార్థిని జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం. కోటయ్య తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినంద సభలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యార్థినిఈనెల4,5,6 తేదీలలో ఒంగోలులో జరిగినటువంటి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్ 17 బాలికల విభాగంలో జిల్లా జట్టు తరపున పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైందన్నారు. జనవరి నెలలో రాజస్థాన్‌లో జరగబోయే జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 బాలికల సాఫ్ట్ బాల్ పోటీలందు మన రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుంది అన్నారు. ఎంపికైన విద్యార్థిని,పిడి దాదాపీర్,పిఈటి భారతిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహ బూబ్ బాషా, ఉపాధ్యాయులురవీంద్రారెడ్డి, శివశంకర్, అంబటి రాజశేఖర్‌రెడ్డి, నారాయ ణమూర్తి,మాబు బాషా, సుబ్రహ్మణ్యం, సురేశప్ప ,సహదేవరెడ్డి, భాస్కర్ రెడ్డి, సూర్య బాబు, భవానిఉపాధ్యాయేతర సిబ్బంది ,శైలజ, మధురిమలు అభినందనలు తెలియజేశారు.

## ఉరుసు మహోత్సవాలకు తరలిరండి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** ఈనెల 24వ తేది నుండి 26వ తేది వరకు పట్టణ సమీపంలోని శ్రీహజరత్ హసన్ వలి, మౌలాలీ స్వాముల వారి 49వ ఉరుసు మహోత్సవాలకు భక్తులు తరలివచ్చి స్వామి వార్ల ఆశీర్వాదాలు పొందాలని కమిటీ పెద్దలు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి చెందిన స్వర్గీయ స్థలదాత ఏఈ. గోవిందప్పగౌడ్ చేతుల మీదుగా స్థాపించబడిన శ్రీశ్రీశ్రీ హజరత్‌హసన్‌వలి, మౌలాలీ స్వాముల వారి ఉత్సవాలను ప్రతి ఏడాది ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఇదే తరహాలోనే ఈ ఏడాది కూడా ఘనంగా స్వామి వార్ల ఉరుసు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.



ఉరుసు ఉత్సవాలకు ముస్తాభౌతున్న దర్గా

## బనగానపల్లె గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బుధవారంనాడు బనగానపల్లె గ్రంథాలయశాఖను జిల్లా గ్రంథాలయశాఖ సంస్థ అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్రబోస్ అకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయశాఖ అధికారి బషీర్ అహ్మద్‌తో గ్రంథాలయ సమస్యలపై ఆరాతీశారు. గ్రంథాలయంలో బాత్రూం నీళ్లు సక్రమంగా నీరు బయటికి వెళ్లడం లేదని తెలపగా అంచనా వేసి పంపవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె కెడిసిసి బ్యాంకు అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను డిఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి వెంకటరమణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలోని గొట్లూరు గ్రామంలో నిర్వహించిన ప్యామిలీ పిజీషియన్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి కార్యక్రమం నిర్వహణపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వివిధ రకాల వైద్య పరీక్షలు, చికిత్సలు అందుబాటులో ఉంటాయని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు అంజలి,సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, సీతారాముడు,ఎంఎల్‌హెచ్‌పిభాగ్యనాయక్,వైద్య,ఆరోగ్యసిబ్బంది,ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.



గొట్లూరు లో ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

## కులగణన వేగవంతంగా చేయండి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని వేగవంతంగా చేయాలని ఎంపీడీఓ, మహబూబ్ దౌలా కోరారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శిక్షకుడు,మద్దూరు పంచాయితీ కార్యదర్శి స్వర్ణకుమార్ కులగణన చేయు విధానాలపై సచివాలయ సిబ్బంది,వాలంటీర్లుకు అవగాహన కల్పించారు. కులగణన ఈ నెల 27నుండి 8 రోజుల పాటు నిర్వహిస్తారన్నారు. సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తమ పరధిలోని ఇంటింటికి వెళ్లి కుల,సామాజిక,ఆర్థిక కుటుంబ నేపధ్యాల ఆధారంగా మొబైల్ యాప్‌లో నమోదు చేసి ఈకేవైసీ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏఎస్ఓ దస్తగిరి,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాక్షస పాలన నుండి ప్రజలను రక్షించడమే టిడిపి ధ్యేయం

**నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** 2019 నుండి నేటి వరకు గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో రాక్షస పాలన కొనసాగుతుందని, ఈ రాక్షస పాలన నుండి ప్రజలను రక్షించేది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీరామనగర్ 85, 86, 87 బూత్‌లలో పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాబు షూరిటీ..భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెస్త మల్లికార్జున, ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రకటించిన మేనిఫెస్టోను కరపత్రాల ద్వారా ప్రజలకు అందించి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం బెస్త మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసిలందరూ కూడా జగన్ పరిపాలనలో మా జీవన విధానం మా చేతి వృత్తులు అని ఆ చేనేత కార్మికులకు త్వరలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మా పరిశ్రమలకి సబ్సిడి ద్వారా ఇస్తూ మేము ఉత్పత్తి చేసిన వస్త్రాలను మార్కెటింగ్ చేయడానికి తగిన మండలం కల్పించినటువంటి విధానాన్ని నిర్మీర్యమైపోయాయని, ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా, చంద్రబాబును ముఖ్యమంత్రి గావించుకొని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో బీసిలకు చెందిన అన్ని రకాల పథకాలను రాజ్యాంగ పదవులను ఉంది, తద్వారా బీసిల అభివృద్ధికి తోడ్పడే నాయకులను ఎన్నుకోవడానికి సమాయత్తమవుతున్నాయని ముక్తకంఠంతో బీసిలందరూ నినదించుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ మరియు 26 ఇంచార్జ్ నీలం ప్రభాకర్, టిడిపి నాయకులు ఉడుములపాడు నాగేంద్ర, కేపి.రంగస్వామి, దస్తగిరి, మధనగోపాల్ రెడ్డి, దేవేంద్రరెడ్డి, మాధవి, పెద్దయ్య, మద్దమ్మ, పి.లక్ష్మమ్మ, లావణ్య, భాను, రేణుక, అయేషాషేకుంబీ, బేసిమ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## దాసవైభవాన్ని చాటేందుకే మంగళ కైశిక ద్వాదశి వేడుకలు

**24న ఆళ్లగడ్డ ఆదర్శనగర్ రామాలయంలో మంగళ కైశిక ద్వాదశి మహెూత్సవం**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** భగవంతుడు భక్తికి వసుడని, ఎటువంటి తారతమ్యాలు లేకుండా కులమతాలకు అతీతంగా నిర్మలమైన హృదయంతో భజించి, సేవిస్తే ఎవరైనా సంపూర్ణమైన భగవంతుని అనుగ్రహానికి పాత్రులు కావచ్చునని తెలిపేందుకు తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళ కైశిక ద్వాదశి వేడుకలు కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబోతున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లువేంకటరెడ్డి, తితిదేహిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు టి. వి. వీరాంజనేయ రావు లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 24 శుక్రవారం ఆళ్ళగడ్డ ఆదర్శ నగర్ కాలనీలోని శ్రీ రామాలయం, పొన్నాపురం ఎస్సీ కాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, కల్లూరు మండలం పర్ల గ్రామం, ఎస్సీ కాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం,కోడుమూరుమండలం వర్కూరు గ్రామం ఎస్సీ కాలనీలోని శ్రీరామాలయం నందు జరుగనున్న మంగళకైశిక ద్వాదశి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులతో కలిసి గూడ పత్రికలను ఆవిష్కరించి పరిశీలించారు. ఈ సందర్భంగా రెడ్డి డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాలను సమాజంలోని అట్టడుగు వర్గాల దగ్గరకు తీసుకుపోవుటకు విస్తృతంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ రామాలయ కమిటీ అధ్యక్షులు బత్తుల శేషపాములేటి, జి.సంజీవ రాయుడు, టి. నాగభూషణం, బత్తుల పెద్ద సుబ్బరాయుడు, ఒ.సుబ్బరాయుడు, బాలవికాస్ జిల్లా కన్వీనర్ ఆవుల రామ పుల్లయ్య, ఆవుల క్రిష్ణయ్య, ఎ. గురివిరెడ్డి, డి.మౌలాలి, జె.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



గోడ పత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

## అభివృద్ధి అంటే వైసీపీలోనే..విమర్శించడం సరికాదు



సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి అంటే వైసీపీ ప్రభుత్వంలోనే అని...ప్రతిపక్ష నాయకులు ఇళ్ళల్లో ఉండి విమర్శించడం సరికాదని ఎమ్మెల్యే శిల్పా రవిరె డ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 5వ వార్డు రూ.60లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, చైర్‌పర్సన్ మాబున్నీసాలతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఇప్పటికే ఈప్రాంతంలో గత ఆరునెలల కాలంలోనే రూ.2కోట్ల 50 లక్షల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతపట్టణంలో అత్యధిక జనాభా నివశించే ప్రాంతమని ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి గతంలో ఎన్నడూ లేని విధంగా వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఆరునెలల కాలంలోనే రూ.2కోట్ల 50లక్షలతో కల్వర్టుల నిర్మాణాలను, రోడ్లు, డ్రెయిన్స్, ఇతర పనులను చేపట్టామన్నారు. ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. టీడీపీ నాయకులు ఇళ్ళల్లో కూర్చుని అభివృద్ధి జరగడం లేదని విమర్శిస్తున్నారని అన్నారు. నంద్యాలలో అభివృద్ధి జరుగుతున్న మాట వాస్తవమని, ఈవిషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నా ప్రతిపక్ష నాయకులు మాత్రం అసత్యపు ప్రచారాలు చేస్తూ విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్లు శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు ఆరిఫ్, సమద్, సాదిక్, చాంద్ బి, నాగ భూషణం పాల్గొన్నారు.

## రెవెన్యూ మండలాలకు అయోధ్య పవిత్ర అక్షింతలు వితరణ

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :** భగవాన్ రామ్ లల్లా విరాజ్ మాన్‌ను పూజించి పవిత్ర అక్షింతలు రెవెన్యూ మండలాలకు వితరణ చేస్తామని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహ కార్యదర్శి ప్రాణేష్ అన్నారు. బుధవారం నగరంలోని శ్రీవరసిద్ధి వినాయక సమావేశ మందిరంలో కర్నూలు డివిజన్‌లోని 6 రెవెన్యూ మండలాలకు, కర్నూలు నగరంలని 616డివిజన్లకు పవిత్ర అక్షతల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాణేష్ మాట్లాడతూ పవిత్ర అక్షతలు పంచాయతీ కేంద్రాలకు, అక్కడ నుంచి గ్రామాలకు చేరుకుంటాయన్నారు. ఆ తర్వాత జనవరి 1 నుంచి 15వతేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో ఉన్న హిందూ బంధువులకు పవిత్ర అక్షతలు, అయోధ్య మరింద నమూనా, కరపత్రం ఇవ్వడంజరుగుతుందన్నారు. వీహెచ్‌పీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ మాట్లాడుతూ హిందూ సమాజం ఎంతో పుణ్యం చేస్తున్నందున మన కళ్ల ముందు దివ్య, భవ్య రామ మందిరం అయోధ్య శ్రీరాజన్మ భూమిలో నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఊళ్లో, ప్రతి ఇంట్లో వేడుకలా జరుపుకోవాలన్నారు. వీహెచ్‌పీ నాయకులు టీసీ మద్దిలేటి, సందడి మహేష్, నీలి నరసింహ, మాళిగి భానుప్రకాష్, గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, జిల్లా మాతృశక్తి కన్వీనర్‌రాధి,నగర కార్యదర్శిఈపూరినాగరాజు పాల్గొన్నారు.



అక్షింతలను అందజేస్తున్న దృశ్యం

సూర్య

గురువారం | 23 నవంబర్ 2023



విద్యార్థులతో దాతలు

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న రామన్న స్టేట్‌లో విద్యార్థులకు క్రీడాసామాగ్రీ పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నాడు. హైద్రాబాదులో స్థిరపడిన ఆర్వేకన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ బాలికలకు రూ.12వేలు విలువ చేసే క్రీడాదుస్తులు, బెంగుళూరులో ఐకాన్ ఇంజనీరింగ్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ నూరుల్లా పాఠశాల విద్యార్థులకు రూ.30వేలు విలువ చేసేక్రీడాసామాగ్రీ, కర్నూలులో సహస్ర ఇండస్ట్రీస్ అధినేత యు.కె. శ్రీనివాసులు రూ.15వేలు విలువ చేసే దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన జాతీయ నాయకుల ఫోటోలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి అవసరమైతే మరిన్ని విరాళాలను కూడ అందించడానికి సిద్దంగా ఉన్నాని తెలియజేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

### పార్టీలు మైనారిటీలకు

## ఏమి చేయాలో తెలపాలి



మాట్లాడుతున్న యూనుస్

**నంద్యాలనూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు మైనారిటీలకు ఏమి చేయాలనుకుంటున్నారో స్పష్టంగా ప్రకటించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి యూనుస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలలో ముస్లింలకు రెండు ప్రధాన పార్టీల ద్వారా ఒరింగిందేమి లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు గతంలో ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని చివరకు మంత్రి పదవిని సైతం ముస్లింలకు కేటాయించలేదన్నారు. ప్రస్తుత వైయస్సార్ సీపీ ముస్లింలకు ఎటువంటి పథకాలు పెట్టకుండా కేవలం నవరత్నాల ద్వారానే లబ్ధి చేకూరేలా చేసి ముస్లిం సమాజం మొత్తానికి గొప్ప మేలు చేశామని చెప్పడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ముస్లిం సమాజానికి కబుర్లు చెప్పకుండా అభివృద్ధికి త గ్గట్లుగా ప్రణాళికలను రూపొందించాలన్నారు. త్వరలో రెండు పార్టీ నాయకులను కలిసి తమ డిమాండ్లను తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## అభివృద్ధి జరగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలి

### – మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మెన్ నాగభూషణ్‌రెడ్డి



మాట్లాడుతున్న నాగభూషణ్‌రెడ్డి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందాలన్న, గ్రామాల్లో అభివృద్ధి జరగాలన్న జగనన్నే తిరిగి సీఎం కావాలని వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ నాగభూషణ్‌రెడ్డి, సర్పంచ్ మనేంద్రలు అన్నారు. బుధవారం రాంపల్లి గ్రామ సచివాయలంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరగులు పెట్టాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. జగనన్న పాలనలో కుల, మత, పార్టీ అన్న బేధం లేకుండా సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయన్నారు. అనంతరం సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ తిరుపాల్‌యాదవ్, సచివాలయ కార్యదర్శి మనోహర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమన, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టిఎండి.హుసేని, కో-ఆప్షన్ సభ్యులు చాంద్‌బాష, వైసీపీ నాయకులు ఎర్రగుడి రామచంద్రరెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, తుగ్గలిచంద్రశేఖర్‌రెడ్డి, రాంకొండ సుధాకర్‌రెడ్డి, అట్లా బసిరెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి, గిరిగేట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, లంకాయిపల్లి హనుమంతరెడ్డి, చెన్నంపల్లి సుంకన్న, స్థానిక నాయకులు ప్రతాప్‌రెడ్డి, సుంకిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చక్రవర్తి పాల్గొన్నారు.

### టీడీపీ అధికారంలోకి వస్తే

## అన్నదాత పథకం కింద రూ.20వేలు ఆర్థికసాయం

### – ఆదోనిని కరువు మండలంగా ప్రకటించడంలో ఎమ్మెల్యే విఫలం

### – మాజీ టీడీపీ ఇంఛార్జీ కృష్ణమ్మ



టీడీపీ మెనూఫెస్టోతో ప్రచారం చేస్తున్న మాజీ టీడీపీ ఇంచార్జీ

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** 2024లో టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు అన్నదాత పథకం కింద రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేస్తామని మాజీ టీడీపీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. బుధవారం సంతేకూడ్లూరు గ్రామంలో మాజీ టీడీపీ ఇంచార్జీ ఇంటింటా సూపర్ సిక్స్ మినీ మెనూఫెస్టోను ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందారన్నారు. ఈ సంవత్సరం అనావృష్టి వలన రాష్ట్రంలో కరువు వలన దాదాపు 400 మండలాల్లో కరువు ఉంటే 103 మండలాలను మాత్రమే కరువు మండలంగా ప్రకటించి కేంద్రానికి పంపించడం కంటి తుడుపు చర్య అన్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్‌లో కరువు తాండవిస్తుంటే ఎమ్మెల్యేలు ఎవరు కూడ కరువు గురించి మాట్లాడకపోవడం చాలా దారుణమన్నారు. ఆదోనిని కరువు మండలంగా ప్రకటించడంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి విఫలం చెందారన్నారు. పొలవరం డ్యాంను జగన్ బ్యారేజీ చేశారని కృష్ణమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మాజీ ఎంపిపి మురళీ, రాఘవరెడ్డి, ఇంద్రానగర్, వీరేష్, పెద్దతుంబళం శీను, నరసప్ప, నాగేంద్ర, సురేష్, భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రోజన్ బెలూన్ ఎగురవేసిన వైసిపి నాయకులు



హైడ్రోజన్ బెలూన్‌ను ఎగురవేస్తున్న వైసిపి నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరులో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని కౌన్సిలర్ విజయ్ చౌదరి, షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ అంజాద్ అలి, వైసిపి సీనియర్ నాయకులు పువ్వాడి భాస్కర్ , కౌన్సిలర్ సుల్తాన్‌లు హైడ్రోజన్ బెలూన్‌ను ఎగురవేశారు. బుధవారం స్థానిక గౌడు సెంటర్ సమీపంలో హైడ్రోజన్ బెలూన్‌పై ఎమ్మెల్యే శిల్పా, యువ నాయకులు శిల్పా కార్తీక రెడ్డి, జగన్ చిత్రాలను వేసి ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుపరిపాలన అందించడంతో రాష్ట్రంలో, నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా చరిత్ర సృష్టించారని అన్నారు. ఏ ప్రభుత్వం చేయని రీతిగా సంక్షేమ పథకాలను కులమతాలకు, పార్టీలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేస్తు నేరుగా లబ్దిదారులకే అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో సంక్షేమ పథకాలను వివరిస్తు అందరికి సామాజిక న్యాయం అందించి బస్సుయాత్ర ద్వారా ప్రజల ముందుకు వస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించి బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక న్యాయం అంటే ఏమిటో

## స్పష్టత ఇవ్వాలి



కమిటీ అధ్యక్షులు వెంకటేశ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సామాజిక న్యాయం అంటే ఎవరి కుల జనాభా ఎంత ఉందో వారి జనాభా నివృత్తి ప్రకారం విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వాటాలు కేటాయించినప్పుడు వాటిని సామాజిక న్యాయం అంటారని టీడీపీ బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు వెంకటేశ్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వం సామాజిక సాధికార బస్సు యాత్ర చేపడుతుందని అందులో భాగంగా పార్లమెంట్ పరిధిలోని బనగానపల్లె అసెంబ్లీలో 24వ తేదీన శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గంలో బస్సు యాత్ర చేపడుతున్నారన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం న్యాయం చేయాలనే గాని తన సామాజిక వర్గానికి సీట్లు కేటాయించడం సామాజిక న్యాయమా అన్నారు. బీసీల్లో యాదవ, వడ్డెర, ఉప్పరి, బెస్త, బోయ, కమ్మరి, కుమ్మరి, రజక, విశ్వబ్రాహ్మణ, ముస్లిం, దళిత సంఘాలతో పాటు అన్ని కులాలు ఉన్నారు. అయితే అన్ని కార్పొరేషన్లలో, చైర్మన్లుగా ఎక్కువ భాగం రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించారన్నారు. ఏమని సామాజిక సాధికార బస్సు యాత్ర చేపడుతున్నారని ప్రశ్నించారు.



బాలికను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

### జాతీయ బేస్‌బాల్ పోటీలకు

## గూళ్యం విద్యార్థులు ఎంపిక..

**హాలహర్వి,మేజర్ న్యూస్ః** జాతీయ బేస్ బాల్ పోటీలకు హాలహర్వి మండలం గూళ్యం గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన డి.హారిక ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి తెలిపారు. ఈ నెల 19 నుండి 21 వరకు నంద్యాలజిల్లా మిడుతూరులో నిర్వహించిన 67వ రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలలో కర్నూలు జిల్లా మొదటి స్థానం సాదించింది. ఈ పోటీలలో గూళ్యం గ్రామానికి చెందిన గాదిలింగ,సునీతల కూతురు హారిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వగా బాలుర బేస్ పోటీలలో శశిధర్, విజయవాడలో జరిగిన సాఫ్ట్ బాల్ పోటీలలో శంకర్,గుంటూరులో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీలలో భారతమ్మలు ప్రతిభ కనబరిచారు. తమ పాటశాలలో చదువుతున్న బాల,బాలికలు పలు క్రీడలలో రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధానో పాధ్యాయుడుతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్‌లకు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### ★ హెబ్బటంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని నాయకులు అన్నారు. పార్టీ తాలూక ఇన్‌చార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు హొళగుంద మండలంలోని హెబ్బటం గ్రామంలో యువ నాయకుడు హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యాక్రమాన్ని నాయకులు గ్రామ ఉప సర్పంచ్ సవారప్ప, పక్కరప్ప, మల్లికార్జున బూత్ నెంబర్ 55,56ల్లో తిరిగి పార్టీ మెనిఫేస్టో కరపత్రాలను ప్రజలకు ఇచ్చి ప్రచారం చేశారు. 2024లో టీడీపీ అధికారంలోకి వస్తుంది చంద్రబాబు నాయుడు సీఎం అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు. చెప్పిన ప్రకారంగానే ప్రజలకు అన్ని ఫథకాలను అందిస్తారని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యాక్రమం లో బూత్ క్లస్టర్ సిబ్బంది కార్యాకర్తలు పాల్గొన్నారు.

**ముద్దటమాగిలోః...**

హొళగుంద మండలం ముద్దటమాగిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యాక్రమాన్ని టీడీపీ గ్రామ నాయకులు నిర్వహించారు. కార్యాక్రమంలో టిడీపీ యువ నాయకులు టిఎన్‌ఎఫ్, ఐటిడీపీ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.



కరపత్రాలను ఇచ్చి ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

# ఏపీకి జగనన్నే మళ్లీ సీఎం కావాలి

## – కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేవ్‌కు మళ్లీగా ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కావాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం గార్గేయపురం సచివాలయం-1లో మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైసీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 250రోజులు దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపిస్తూ సంతోషాన్ని పంచుకున్నారు. గార్గేయపురంలో సీఎం జగనన్న ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంత లబ్ధి పొందింది వారికి తెలిసేలా సంక్షేమ పథకం బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మహబూబ్‌బాష, మండల ఎంపీపీ వాసు వెంకటేశ్వరమ్మ, మండల జడ్పీటీసీ సంధ్య ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీ నేహమ్మ, గ్రామ సర్పంచ్ సోమేశ్వరమ్మ, ఎంపీటీసీ జ్యోతులత, సింగిల్‌విండో చైర్మన్ శేషిరెడ్డి, ఉల్చాల వాసు, యోసేపు, సురేష్, గోవర్ధ, మద్దిలేటిరెడ్డి, సునిల్, విద్యాసాగర్, అజీజ్, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్

# అరాచక పాలనకు చరమగీతం తప్పదు

## – మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి


తెదేపా మానిఫెస్టోను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖ ర్‌రెడ్డి

**మహానంది, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అచారక పాలనకు ప్రజలు విసిగిపోయారని చరమగీతం తప్పదని శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గాజులపల్లి గ్రామంలో చంద్రబాబుతోనే రాష్ట్రంలో ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం సాగించారు. రాష్ట్రం బాగుపడాలన్నా, సుభిక్షంగా ఉండాలన్నా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని ఆయన ప్రజలను కోరారు. రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న జగన్మోహన్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపిల్లకు ఆడబిడ్డ నిధి కింది నె లకు రూ.1500లు, పిల్లలు చదువు కునే ప్రతి తల్లికి వందనం పథకం కింద రూ.15000లు అందిస్తారని తెలిపారు. దీపం పథకం కింద మూడు సిలిండర్లను ఉచితంగా ఇవ్వడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ప్రతి ఏడాది రూ.20 వేలు, నిరుద్యోగ యువతకు భృతి కింద రూ.3000లు అందించడం జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడును గెలిపించుకుంటేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కి రాష్ట్ర ప్రజల నడ్డి విరుస్తూ పాలన సాగిస్తున్న సైకో జగన్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు ఉల్లి మధు, ఆర్‌ఎస్ గాజులపల్లె సర్పంచు అస్లాం బాష, తెదేపా నాయకులు మహేశ్వర్‌రెడ్డి, శశికళా, జనార్ధన్‌రెడ్డి, మౌలీశ్వర్‌రెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల దృష్టికి తీసుకురండి

## – డీఆర్‌వో మధుసూదన్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌వో మధుసూధన్‌రావు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ముసాయిదా ఓటర్ల జాబితాలో పొరపాట్లు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారుల దృష్టికి తేవాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూధన్‌రావు తెలిపారు. బుధవారం తన ఛాంబర్‌లో రాజకీయ ప్రతినిధులతో డీఆర్‌వో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది వరకు ప్రకటించిన ఓటరల జాబితా ప్రకారం రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలన చేయాలన్నారు. అందులో ఏమైనా తప్పులుంటే బీఎల్‌ఓలకు తెలియజేయాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాల్నారు. పై సవరణలన్నీ పూర్తయిన తర్వాత ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఓటర్ల జాబితా జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వైసీపీ తరపున పుల్లారెడ్డి, టీడీపీ తరపున ఎల్‌వి.ప్రసాద్, ఆమ్‌ఆద్మీ పార్టీ తరపున మహమ్మద్‌అక్బర్, బీజేపీ తరపున కోటీశ్వరుడు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

# పురుషార్ధ సాధనకు సరిలేని కాలం కార్తీకమాసం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం ప్రజలను స్నాన, దీప, దాన, వజభోజన కార్యక్రమాలతో మానువులు తరింప చేసే ఉపాసనా కాలమని, దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరికి కర్తవ్యం అని ప్రముఖ ధార్మికోపన్యాసకులు డాక్టర్ తొగట సురేష్‌బాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కల్లూరు మండలంలోని పెద్దటేకూరు గ్రామంలోని శ్రీసిద్ధ రామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్మీక మాస ధార్మిక సప్తాహంలో భాగంగా ఏర్పాటు చేసిన ధార్మికోపన్యాస కార్యక్రమంలో గురు వైభవం, కార్తీక మాస విశిష్టత గురించి, హరిహరతత్వం గురించి ప్రవచించారు. అజ్ఞాన అంధకారంతో నిండిన ఈ ప్రపంచంలో జ్ఞాన జ్యోతిని వెలిగించే వాడు గురువనరి, అలాంటి గురపద సేవ జీవన్ముక్తికి సోపామన్నార. వనభోజనం ద్వారా సర్వ మాన సమానత్వం అభివృద్ధి చేయగలుగుతామన్నారు. ప్రతి ఒక్కరూ పురుషార్ధ సాధనలో ఈ కార్తీకమాసాన్ని ఒక ఉపకరణంగా ఉపయోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మఠాపధితి శ్రీఎల్లప్పస్వామి, మఠం ట్రస్టీ జ్ఞానేశ్వర్, తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే ధర్మప్రచార పరిషత్ మండలి సభ్యులు శ్రీరాములు, వైద్యం గిడ్డయ్య, సాహితీ సేవా సమితి అధ్యక్షుడు వైద్యం రామానాయుడు, సత్సంగ ప్రముఖ్ బండారు రామక్రిష్ణ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొరపోలు స్వయంప్రభ, నరసింహాలు, హరి, భజన మండలి అధ్యక్షుడు శివారెడ్డి, ఎల్లయ్య, సుంకన్న, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


ప్రవచనలు చేస్తున్న డాక్టర్ తొగట సురేష్‌బాబు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## – ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వం అర్హులందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాల్వ గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. సీఎం వైఎస్ జగన్ అవినీతికి తావు లేకుండా పాలన సాగిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కాల్వ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ తిప్పన్న, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి


ఎరిశీలిస్తున్న డాక్టర్ రామగిడ్డయ్య

**కల్లూరు, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామగిడ్డయ్య అన్నారు. బుధవారం షరీఫ్‌నగర్‌లోని ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఇమినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. రిపోర్టులు, రికార్డులు వెరిఫికేషన్ చేసి అన్ని యాప్‌లో వందశాతం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. రోగులకు మెరుగై వైద్యం అందించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశ, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను తెలుసుకోవాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తప్పక తెలుసుకోవాలని శ్రీచైనత్య పాఠశాల ఏజీఎం సురేష్ అన్నారు. బుధవారం నగరంలోని వెంకట్రాదినగర్‌లో ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సేఫ్ ఆన్ రోడ్డు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నియమకాలను తెలుసుకొని వాటిని పాటించాలన్నారు. అలాగే ఇళ్ల దగ్గర ఉన్న వారికి కూడా తెలియజేయాలన్నారు. ట్రాఫిక్ ఏఎస్ఐ రామక్రిష్ణ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామాంజనేయులు, డీన్ మల్లికార్జున, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## ఘనంగా ములాయంసింగ్ యాదవ్
# జయంతి వేడుకలు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** సమాజ్వాది పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేతాజీ ములయం సింగ్ యాదవ్ జయంతి వేడుకలు సమాజవాది పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని బీసీ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ములయాం సింగ్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సమాజ్వాది పార్టీ పశ్చిమ రాయలసీమ కో ఆర్డినేటర్ పాండురంగ యాదవ్, నంద్యాల జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్, కర్నూలు జిల్లా అధ్యక్షులు బోయ శ్రీనివాసులు, బీసీ సెల్ నేత దాసరి చంద్రశేఖర్, అయ్యన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగ యాదవ్ మాట్లాడుతూ ములయం సింగ్ యాదవ్ పోరాటపటిమను ఆయన బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపడానికి అహర్నిశలు శ్రమించిన తీరును పూర్తిగా తీసుకోవాలి అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెరుగు శివకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ పూలే మండల్ మూలయం సింగ్ అలాంటి యోధులను విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. బోయ.శ్రీనివాసులు మాట్లాడుతూ మూలయం సింగ్ స్ఫూర్తితో క్రమశిక్షణ అలవర్చుకొని భవిష్యత్తులో మనమంతా ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షిస్తూ నివాళులర్పించారు.

# బస్సుయాత్రను జయప్రదం చేయండి

## – దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రేపు ఆత్మకూరు పట్టణంలో జరుగబోవు సామాజిక, సాధికార బస్సుయాత్రను వైయస్ఆర్‌సిపి శ్రేణులు విజయవంతం చేయాలని బండి ఆత్మకూరు ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర మంత్రులు, జిల్లా ఇంచార్జి మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు బస్సుయాత్రను చేపడుతున్నారని బండి ఆత్మకూరు మండల వైసీపీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అమలు చేయనటువంటి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్ వల్ల సాధ్యమయ్యాయని అన్నివర్గాల వారికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అండదండగా ప్రభుత్వం నిలిచిందని మండల ప్రజలు ఆలోచించాలని కోరారు. అలాగే ప్రతి గ్రామంలో యాత్ర విజయవంతం కోసం ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు.


మాట్లాడుతున్న సంజీవరెడ్డి

సూర్య

గురువారం 23 | నవంబరు 2023

# రైతన్నలే దేశానికి వెన్నెముక..

శ్రీ సంకల్ప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో రైతు గొప్పతనం అనే అంశం పై అవగాహన



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని సంజీవనగర్‌లో ఉన్న శ్రీసంకల్ప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బుధవారం విద్యార్థు లకు "రైతు యొక్క గొప్పతనం"అనేఅంశం మీద నిర్వహించిన అవగాహన కార్యక్రమంనిర్వహించారు.ఈకార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులు రైతన్నలే మన దేశానికి వెన్నెముక అని సూర్యోదయం మొదలు సూర్యాస్తమయం వరకు పొలంలో రైతు పడే కష్టాలు, పంటలు పండించే తీరు ను చక్కగా వివరించారు. రైతులుపొలములో విత్తు విత్తినది మొదలు నీరు పెట్టి, నారు బోసి ,కలుపు తీసి, మందు చల్లి ,కోత కోసి,కుప్పనూర్చడానికి రాత్రనకా, పగలనకా, చలికి,ఎండకు,వానకు ఓర్చుకొని విషపురు గులకు వెరవక కష్టపడే తీరు నిజంగా అమూల్యమైనదని తెలిపారు.ఈ కార్యక్రమ ములో విద్యార్థులు నాగలి, గొర్రు ,గుంట క,గిలకముస్నగు వ్యవసాయ పరికరాలు, వాటివాడకం,ఉపయోగాలను వివరించారు. అంతేగాక నేటి కాలంలో సేంద్రీయ ఎరు వుల వాడకం తగ్గిపోయి రసాయన ఎరువుల వాడకం పెరిగిందని అందువల్ల మాన వుడు భుజించే ఆహారంవిషతుల్యమైపలుఅనారోగ్యాలకు కారణం అవుతుందన్నారు. విద్యార్థులతో పాటు అతిథులుగా హాజరైన పలువురు రైతులు వ్యవసాయం యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు.విద్యార్థులే రైతులుగా మారి పంటలు బాగా పండితే రైతుముఖంలోపొందేఆనందాన్ని , పండక ఎండితే వారు పొందే దుఃఖాన్ని లఘునాటిక రూపంలో చూపించిన విధానం ఎంతో ఆక ట్టుకుంది. వీటన్నిటితో పాటు నేటి కాలంలో బంగారం లాంటి పంట పొలాలను వెంచర్లు గా మార్చి సొమ్ము చేసుకుంటున్న విధానం చక్కగా వివరించారు .ఈ విధానం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మనకు తినడానికి తిండి దొరకదని, ఆహారాన్ని ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు.కాబట్టి ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుం డా ఉండాలంటే ఆహారాన్ని వృథా చేయకూ డదని ,ప్రపంచమునకు ఆకలి తీర్చే రైతును గౌరవించాలన్నారు.రైతు అన్న దాత అని తెలుసుకోవాలని పంట పొలాలను వెంచర్లుగా మార్చరాదని ప్రతిజ్ఞ చేశారు.శ్రీ సంకల్ప్ మరియు శ్రీ శాంతినికే తన్ విద్యా సంస్థల చైర్మన్ సుధాకర్, ప్రిన్సిపల్ విజయారెడ్డి,ఉపాధ్యాయ బృందము,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆలమూరులో శ్రీ అహోబిల నృసింహ దాస కార్యక్రమం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అహోబిల మఠం 46వ పీఠాధిపతి వారి ఆజ్ఞ మేరకు హిందు ధర్మం,శ్రీ వైష్ణవ సంప్రదాయ ప్రచారం కోసం నిర్వహిస్తున్న శ్రీ అహోబిల నృసింహ దాస కార్యక్రమము ఆలమూరు గ్రామము నందు గ్రామస్తుల సహకారంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం అహోబిలం దేవస్థానం అర్చకులు పుణ్యాహవాచనం నిర్వహించారు. అనంతరం రక్ష కంకణాలకు పూజలు నిర్వహించి భక్తులకు అందజేశారు.శ్రీ సూక్త, పురుషసూక్త సహిత సుదర్శన మంత్ర జప హోమం నిర్వహించారు. పూర్ణాహుతి గావించి,అష్టోత్తర శత నామా ర్చన చేశారు.అనంతరం విచ్చేసిన భక్తులకు కుంకుమ ప్రసాదాలను అందచేశారు. గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# మెగా డీఎస్సీ ఇవ్వకపోతే ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి మెగా డీఎస్సీ ఇవ్వకపోతే ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తామని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీరన్ షేక్‌సిద్ధిక్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ద్రవిడ సురేష్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం నగరంలోని బిర్లాగేటు నుంచి కలెక్టరేట్ వకు డీఎస్సీ అభ్యర్థులు భారీ ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు ఒకటే అని నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలని పదేపదే చెబుతున్న సీఎం వైఎస్ జగన్ విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయడం లేదో చెప్పాలన్నారు. మంత్రుల పిల్లలు ఎవరైనా ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలు వారికి తెలుస్తాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మెగా డీఎస్సీ హామీని సీఎం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమన్న, శరత్‌కుమార్, బాబయ్య, హుస్సేన్‌బాష, రాంబాబు, నారాయణ, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## సాక్షిగణపతి స్వామికి విశేష అభిషేక పూజలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైల మహాక్షేత్రం పరిధిలోని సాక్షిగణపతి దేవాలయంలో సాక్షిగణపతి స్వామివారికి బుధవారం విశేషఅభిషేక ప్రత్యేక పూజలను శాస్త్రో క్తంగా నిర్వహించారు. పంచామృతాలతోనూ, పలుపలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం,శుద్ధజలంతో అభిషేకం నిర్వహించి తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలను జరిపించారు.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది.కాగా శ్రీశైల క్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వ రుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి.



# ఎయిర్‌పోర్ట్ ఎన్విరాల్‌మెంట్‌పై సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో బుధవారం ఎన్విరాల్‌మెంట్ మేనేజ్‌మెంట్, యాంటీ హైజాక్ మోక్ ఏకాసేజ్, ఎరోడ్రమ్ 2023 కమిటీ సమావేశం నిర్వహించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో జంతు కబేళారాల వల్ల పక్షులు, ఇతర జంతువులు రాకుండా ఎలా నియంత్రించాలి, తీసుకోవాల్సిన కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఎలా చేయాలన్నది పై చర్చించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో ఎత్తైన బిల్డింగ్ నిర్మాణాలు చేపట్టకూడదన్నారు. విమానం హైజాక్ అయినప్పుడు ఏ అధికారి ఎలా స్పందించాలి, ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా వాళ్లని ఎలా రక్షించాలి అనే అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఫైర్ ఇన్‌చార్జి, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు, ఇంటలిజెంట్ బ్యూరో పుష్పరాజు, కర్నూలు రూరల్ సీఐ కిరణ్‌కుమార్, ఓర్వకల్లు తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, డీఎఫ్ఓ శివశంకర్‌రెడ్డి, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, నాగేంద్ర పాల్గొన్నారు.

# మిగిలిన కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టండి



సమావేశంలో జేసీ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గంలో మిగిలిపోయిన కొత్త ఓటర్లను నమోదు చేపట్టాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. బుధవారం జేసీ తన ఛాంబర్‌లో పాణ్యం నియోజకవర్గ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు పోలింగ్ స్టేషన్లు పరిశీలించి, పోలింగ్‌స్టేషన్‌కు సంబంధించిన ఓటరు ముసాయిదా జాబితాలో ఉన్న తప్పులు, సమస్యల గురించి తెలుసుకోవాలన్నారు. ఒకే ఫోటోతో నమోదు అయి ఉన్న ఎక్కువ ఓటర్లను, ఒకే పేరుతో ఎక్కువగా ఉన్న ఎక్కువ ఓటర్లు, జనాభా ప్రాతిపదికన ఉండాల్సిన ఓటర్ల సంఖ్య వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తామని జేసీ తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు సుధాకర్, హనుమంతరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సురేష్, యశ్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# నంద్యాల మీదుగా శబరిమలైకు ఎక్స్‌ప్రెస్ రైళ్లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి చొరవతో అయ్యప్ప స్వామి భక్తుల కోసం విజయవాడ నుంచి కొట్టాయం వరకు నంద్యాల మీదుగా 6 ప్రత్యేక శబరిమలై ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడువనున్నాయి. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ శబరిమలైకు వెళ్లానుకొనే అయ్యప్పస్వామి భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తన అభ్యర్థన మేరకు రైల్వేశాఖ గత ఏడాది నాలుగు రైళ్లను శబరిమలైకు నడిపినట్లు తెలిపారు. ఈరైళ్లను జిల్లాలోని భక్తులు వినియోగించుకోవాలని తెలిపారు. ఇందుకు కృషి చేసిన నంద్యాల రైల్వే సభ్యుడు ఎన్ఎండి జుబైర్ బాషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ విన్నపంతో రైల్వే శాఖ శబరిమలై వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా విజయ వాడ–కొట్టాయం–విజయవాడ మధ్య ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే నడపనుంది.రైలు నెంబర్ 07139 విజయవాడ–కొట్టాయం ప్రత్యేక రైలు. డిసెంబర్ 15, డిసెంబర్ 22, జనవరి 5 తేదీలలో విజయవాడ నుంచి సాయంత్రం 4.25గంటలకు బయలుదేరి నంద్యాల రైల్వే స్టేషన్‌కు రాత్రి 11.10గంటలకు చేరుతుంది. నంద్యాల రైల్వే స్టేషన్ నుంచి రాత్రి 11.15 గంటలకు బయలుదేరి కొట్టాయంకు మరుసటి రోజు రాత్రి 10గంటలకు చేరుతుంది. రైలు నెంబర్ 07140 కొట్టాయం–విజయవాడ ప్రత్యేక రైలు. డిసెంబర్ 17, డిసెంబర్ 24, జనవరి 7 తేదీలలో కొట్టాయం నుంచి అర్ధరాత్రి 1 గంటకు బయలుదేరి నంద్యాల రైల్వేస్టేషన్‌కు మరుసటి రోజు రాత్రి 8.30గంటలకు చేరుతుంది. నంద్యాల రైల్వే స్టేషన్ నుంచి రాత్రి 8.35గంటలకు బయలుదేరి విజయవాడకు మరుసటి రోజు ఉదయం 6.15గంటలకు చేరుతుంది. ఈరైలు మార్గంలో గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, దొనకొండ, మార్కాపురం రోడ్, కంభం, గిద్దలూరు, బనగానపల్లె, కోవెలకుంట్ల, ప్రొద్దుటూరు, యర్రగుంట్ల, కడప, రాజపంపేట, కోడూరు, రేణిగుంట, కాట్పాడి, ఓలార్‌పెట్టె, సేలం, ఈరోడ్, తిరుపూర్, పాలక్కడ్, త్రిసూర్, ఆలువ, ఎర్నాకులం టౌన్ రైల్వేస్టేషన్ లలో ఆగనున్నది. 21బోగీలతో ఈ రైలు నడుస్తుంది.

# పెరుగుతున్న ఎండుమిర్చి ధర

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డుకు ఎండుమిర్చిని రైతులు పెద్ద ఎత్తున తీసుకవస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సీజన్‌లో రైతులు ఎండుమిరపకాయలను సాగు చేశారు. బుధవారం మార్కెట్‌యార్డుకు 526సంచుల మిర్చిన రైతులు తెచ్చారు. మొత్తం 184క్వింటాళ్ల ఎండుమిర్చి వచ్చింది. ఎండుమిర్చికి అత్యధికంగా రూ.22,229ల ధర పలికింది. రాబోయే రోజుల్లో ఎండుమిర్చి ధర పెరిగే అవకాశం ఉంది.

# మురుగునీటితో కలుషితమౌతున్న తుంగభద్ర నదినీరు

**మంత్రాలయంమేజరున్యూస్ :** సహ్యాద్రి కొండకోనల్లో ఓషధుల మొక్కలను పెనవేసుకొని దుగువకు దూకి వస్తున్న తుంగభద్రనది నీరు గుటికెడు తాగినా శారీరక రుగ్మతలు తొలగిపోతాయని, ఈ నీటిలో పుణ్యస్నానాలు చేయటం వల్ల శరీరాలపై ముసురుకొన్న వ్యాధికారక సూక్ష్మజీవులు నశించిపోతాయని తుంగభద్రనది చరిత్ర చెబుతోంది. అలాంటి అమృతతుల్యమైన తుంగభద్రనది జలాలు నదీతీర గ్రామాల ప్రజలు నదిలోకి వదిలే మురుగునీటి వల్ల తుంగభద్ర నది నీరు విషతుల్య మౌతోంది. ఆ కారణంగా తుంగభద్ర నదిలో ఎక్కడ చూసినా మురుగు నీటి ఆవాసాలు దర్శనమిస్తాయి. ఔషద గుణాలు కలిగిన తుంగభద్రనది నీరు నేడు కాలుష్యాలతో విలవిలలాడుతోంది.దీనిపై శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు, మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి స్పందించి తుంగభద్ర నదిని ప్రక్షాళన చేయించి తుంగాతీర గ్రామాల ప్రజలకు మంచినీరు అందేలా చర్యలు చేపట్టగలిగితే ప్రజల ఆరోగ్యాలను కాపాడినవారౌతారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

